గెడ్డం బుజ్జి ని పరామర్శించిన నాయకులు, అభిమానులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామమైన గుంటపల్లికి చేరుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ని పలువురు నాయకులు, అభిమానులు పరామర్శించారు. గెడ్డం బుజ్జి ఇటీవల అస్వస్థతకు గురికావడంతో విశాఖలోని ప్రైవేట్ హాస్పిటల్లో చూపించిన అనంతరం, హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్చారు. అక్కడ ఆయనకు గుండె సంబంధించిన శస్త్ర చికిత్స చేశారు. బుజ్జి ఆసుపత్రిలో చేరారన్న సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. శస్త్ర చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి రావడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం, వడ్డిమెట్ట వినాయక స్వామి ఆలయంలో, గుంటపల్లి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు.

ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-నాతవరం : అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడంతో దానిపై శనివారం నాతవరం మండలం డి. ఎర్రవరం జంక్షన్ నుండి నాతవరం మండల కేంద్రం వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడత 7వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణారావు,మాజీ ఎంపీపీలు కొండబాబు, విజయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ, జనసేన నాయకులు సూర్యచంద్ర, వెలగల వెంకటరమణ, బిజెపి నాయకులు సబ్బి కుమారస్వామి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర -సబ్బవరం: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవరుచుకొని భక్తి భావం పెంపొందించుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఉన్న స్థానిక శ్రీకృష్ణ మందిరంలో శనివారం శ్రీకృష్ణ జయంతి పండగ మహోత్సవములు శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అలాగే ఉట్ల సంబరంలో ఆయన పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, వైఎస్ఆర్సివి సీనియర్ నాయకులు గండి రవికుమార్, శాప్ డైరెక్టర్ పి బి వి ఎస్ ఎన్ రాజు లలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధనకు, సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలకు యువ నాయకులు రోమాల చంద్రశేఖర్, సింగంపల్లి మోహన్ కృష్ణ ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా కమిటీ వారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సాయంత్రం తోడపెద్దు గరిడీ తప్పెడుగుళ్ళు, పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరణికన సాయినాథరావు,కోరాడ శ్రీనివాసరావు, పల్లా తాతారావు, కోన సోమేశ్వరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, కర్రీ కనకరాజు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు,గండి దుర్గాప్రసాద్, బైలపూడి దేముడు, బంతి కోళ్ల పద్మ, మామిడి కొండాజి, బి హరి గోపాల్ గొర్లి కుమారస్వామి, పి శేఖర్, జెట్టి ప్రసాద్, పల్లి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కె.కోటపాడు: మండలంలోని అనేక గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు. చౌడువాడ గుల్లేపల్లి సింగన్న దొరపాలెం ఆర్ వై అగ్రహారం సూది వలస తదితర గ్రామాల్లో ఒకేరోజు పూజలు అన్నదానం ఉట్టికొట్టే కార్యక్రమాలతో ఉత్సవాలను ముగించారు. కే కోటపాడు గొల్లలపాలెం పెంద్రంగి గ్రామాల్లో ఐదు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కే కోటపాడు శ్రీ కృష్ణ యువజన సంఘం గొల్లల పాలెం రాధాకృష్ణ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. చివరి రోజున అన్నదాన కార్యక్రమాలు ఊరేగింపుతో ఉత్సవ ముగింపు చేస్తున్నట్లు ఆయా కమిటీలు ప్రకటించాయి.

స్వాతంత్ర దినోత్సవ ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

విశాలాంధ్ర-చోడవరం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసిన ఉత్తమ అవార్డులు అందుకున్న వారిలో చోడవరం అధికారులు వీరే. మండల తహసిల్దార్ ఏ. రామారావు, మేజర్ పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ సిఐ పి.అప్పలరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి బి. త్రివిక్రమ కిరణ్, సి. హెచ్.సి శానిటేషన్ సూపర్వైజర్ కర్రి సోమరాజు లు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేకంగా అందించే అవార్డుల్లో చోడవరం నుండి పలు శాఖల అధికారులు ఉత్తమ అవార్డులు పొందడం పట్ల ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న అధికారులను ఎంపీడీవో ఆంజనేయులు, ఎస్సై తుహిన్ సింహా, సి. హెచ్.సి సూపరెంటెంట్ చిరికి దినేష్.... రెవెన్యూ, వ్యవసాయ శాఖ పోలీస్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

మత్స్యకారులను సముద్రం నుండి దూరం చేయడానికే పరిశ్రమలు

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మత్స్యకారులను సముద్రం నుండి దూరం చేసేందుకే సముద్ర తీరం వెంట పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు ఆరోపించారు. జాతీయ మత్స్యకార సంఘం ఉత్తరాంధ్ర ఇంచార్జిగా పిక్కి కొర్లయ్య, పాయకరావుపేట మండల అధ్యక్షులుగా సూరాడ శ్రీను, నక్కపల్లి మండల అధ్యక్షులుగా ఎరిపిల్లి అప్పలరాజు లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. మోసా అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం రాజకీయ ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 14 కులాల మత్స్యకారులు ఉన్నారని, మత్స్యకారులను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. సముద్ర తీరంలో విషపూరితమైన పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వాలు అనుమతులు ఇస్తున్నాయని ఆరోపించారు. విషపూరితమైన పరిశ్రమలు ఏర్పాటు వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. సముద్రం వెంట ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల వల్ల జరిగే నష్టం పై గ్రామాల్లో మత్స్యకారులకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కొవిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శివాలయం-మన చోడవరం ఆవిష్కరణ

విశాలాంధ్ర-చోడవరం: రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో పురాణ ప్రసిద్ధి చెందిన "స్వయం భూ శివాలయం మన చోడవరం" అను గ్రంధాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు శివాలయం ఆవరణలో ఆవిష్కరించారు. విశాఖకు చెందిన శ్రీ నిర్మలా నృత్య నికేతన్, బొల్లాప్రగడ విజయ జ్యోతి రచించిన స్వయం భూ శివాలయం - మన చోడవరం అను గ్రంథం స్వయం భు గంగా సమేత గౌరీ పరమేశ్వరుల విశిష్టతను మరింత చాటి చెప్పేందుకు ఉపకరిస్తుందని ఎమ్మెల్యే రాజు అన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ఈ గ్రంథాన్ని రచించిన రచయితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ఈ.ఓ. ఎస్.వి.వి. సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎం.పీ.పీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, కొడమంచిలి వెంకటరావు, కొడమంచిలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస మహేష్, విగ్నేష్ పాల్గొన్నారు.

పోలీసుల ఖర్కసత్వానికి నిండు ప్రాణం బలి

తన చావుకు పోలీసులే కారణమంటూ మరణ వాంగ్మూలం

ఘటనకు కారణమైన పోలీసును సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల డిమాండ్

సూసైడ్ నోట్ రాసిన మృతుడు కృష్ణమూర్తి

విశాలాంధ్ర-బుచ్చెయ్యపేట: మండలంలోని అయితంపూడి గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రి లో మృతి చెందడంతో మృతుడు రాసిన మరణ వాంగ్మూలం బయటకు రావడంతో మృతదేహం తరలింపులో మృతుని బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత నడుమ మృతదేహాన్ని నాటకీయ పరిణామాలతో శుక్రవారం రాత్రి కోఆపరేటివ్ సొసైటీ కూడలిలో రోడ్డుపై మృతదేహాన్ని ఉంచి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఉంచాలని మృతుడి బంధువులు పట్టుపట్టడంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం భారీకేడ్లు ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులకు కూడా ఎటు వంటి అనుమతి ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా మృతుడి బంధువులతో చర్చలు జరపడానికి పలు విధాలుగా ప్రయత్నాలు చేశారని ఊహాగానాలు వినిపించాయి. సంబంధించిన వివరాలు ప్రకారం మండలంలోని అయితం పూడిలో ఇటీవల రెండిళ్లలో చోరీలు జరిగాయి. ఈ కేసులో అయితిరెడ్డి శివ, ముచ్చకర్ల కృష్ణమూర్తిని వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ముచ్చకర్ల కృష్ణమూర్తి(23) రిమాండ్ నుంచి వచ్చాక ఈ నెల 4న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అప్పట్నుంచి కేజీహెచ్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. 'తన చావుకు ఇద్దరు కానిస్టేబుళ్లు, గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులే కారణ మంటూ వాంగ్మూలంలో పేర్కొన్న దంతో మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనతో పోలీసులు వేధింపులే యువకుడి బలవన్మరణానికి కారణమంటూ అతడి కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి కోఆపరేటివ్ సొసైటీ కూడలిలో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీస్స్టేషన్ వైపు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని పోలీస్ స్టేషన్ వైపు రాకుండా పోలీసులు మోహరించారు. సీఐ కోటీశ్వరరావు, ఎస్సై శ్రీని వాసరావు, చుట్టుపక్కల స్టేషన్లనుంచి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపి వారికి నచ్చ జెప్పేందుకు చేసిన ప్రయత్నాలు చేసినట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

పోలీసులను సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల డిమాండ్

నాటకీయ పరిణామాల నేపథ్యంలో పోలీసుల నిరంకుశత్వానికి అక్రమ కేసులు బనాయిస్తామని చేసిన బెదిరింపులకు బలైపోయిన కృష్ణమూర్తి వంటి ఎంతోమంది సామాన్య ప్రజలపై పోలీసులు నిరంకుశత్వాన్ని ఎండగడుతూ ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ఘటనకు కారణమైన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి మృతునికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఉచిత బస్సు మహిళలకు ఎంతో మేలు

టిడిపి సీనియర్ నాయకులు కందుల

విశాలాంధ్ర -యస్. రాయవరం: ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో మేలు జరుగుతాదని టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రం ఎస్. రాయవరం గ్రామంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీల్లో భాగంగా ఒకటైన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు సందర్భంగా ధన్యవాదాలు కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద పల్లె వెలుగు బస్సు కు స్వాగతం పలుకుతూ మహిళలకు కొత్తగా అమలు చేసిన పథకంపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు , మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు కొమ్మిరెడ్డి నాగలక్ష్మి టిడిపి సీనియర్ నాయకులు భీమర శెట్టి సత్యనారాయణ, అనకాబత్తుల రమణ, ఎళ్ల ఆంజనేయులు, మంచాల నానాజీ దుబాసి రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లింగన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కోటవురట్ల: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెట్ల లింగన్న నాయుడు జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు శనివారం ఘనంగా నిర్వహించారు. జల్లూరులో గల తన క్యాంపు కార్యాలయంలో తెలుగు తమ్ములు కేక్ కట్ చేసి శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పార్టీకి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక పిఎసిఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్, సభ్యులు సుంకర బాబ్జి, ఎస్ రాయవరం మండల తెదేపా అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్, ఎంపీడీవో చంద్రశేఖర్ వివిధ గ్రామాలకు చెందిన తెదేపా, జనసేన ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

కరెంటు స్థంబాలు ఆ భూముల్లోంచి ఎలా వేస్తారు ?

గిరిజనుల ఆందోళన

ఆలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు: ఎండోమెంట్ ఈఓ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండల పరిధిలోని అప్పన్నదొరపాలెం పంచాయితీ దారలోవలోని శ్రీదారపైడితల్లమ్మ అమ్మవారి ఆలయానికి గానూ విద్యుత్ సౌకర్యం కొరకు విద్యుత్ శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, కోర్టు విచారణలో ఉన్న, తమకు చెందిన భూముల్లోంచి కరెంటు స్తంభాలెలా వేస్తారని అప్పన్నదొరపాలెం గ్రామానికి చెందిన గిరిజనులు శుక్రవారం గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 140ఎకరాల భూములకు సంభందించి 33ఏళ్లగా భూ వివాదం కొనసాగుతుందని, తాము కోర్టులో గెలుచుకున్న భూముల మీదుగా విద్యుత్ స్థంబాలను వేయడం సరికాదని అన్నారు. ఆలయానికి మరో మార్గం మీదుగా కరెంట్ స్థంబాలను వేసుకునే అవకాశం ఉన్నా కుట్రతో ఇలా వేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలోని కొందరు యువకులపై పోలీసులచే తప్పుడు కేసులు బనాయించారని ఉన్నాతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా ఈ విషయమై ఆలయ ఈఓ శ్రీనివాసరావును స్థానిక విలేకరులు వివరణ కోరగా శ్రీదారపైడితల్లి అమ్మవారి ఆలయం ఇటీవల దేవాదాయ శాఖలో విలీనమైందని, ఆలయానికి దాతలిచ్చిన 2ఎకరాల భూమిలో మరి కొందరు దాతల సహకారంతో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కాంపౌండ్ వాల్, బోరు ఏర్పాటు, ఆలయ పైకప్పు అభివృద్ధి, గ్రిల్స్ ఏర్పాటుతో పాటూ భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రధానంగా అవసరమైన కరెంట్ సదుపాయం కల్పించాలని, ఇందుకు అవసరమైన వనరులను భక్తులందించారని విద్యుత్ శాఖకు విన్నవించగా ఇటీవల స్థంబాల ఏర్పాటుకుగానూ చర్యలు చేపట్టిందని తెలిపారు. గ్రామస్తులు స్థంబాలను వెయ్యొద్దంటూ అడ్డుకోవడమే కాక, ఆలయ అభివృద్ధికి సైతం పలు సందర్భాల్లో అడుపడుతున్నారని, ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసామని ఈఓ స్పష్టం చేశారు. ఆలయం దేవాదాయశాఖలో విలీనమైన తరువాత ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామంలో కొందరి ఆదీనంలో ఉన్న అమ్మవారి బంగారం, వెండి ఆభరణాలు, హుండీలోని నగదును అప్పగించాలని నోటీసులిచ్చామని, కానీ ఇంతవరకూ వారు స్పందించకపోగా ఇలా ఆలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించాలని ఈఓ కోరారు. అలాగే ఇక్కడ విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు గానూ విద్యుత్ శాఖ 40ఫోల్స్ ను వేరు వేరు చోట్ల దించగా అందులో 10ఫోల్స్ ను గ్రామంలోని కొందరు ధ్వంసం చేసారని అప్పటి ఏఈ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో మళ్ళీ దారలోవ అమ్మవారి ఆలయ అంశం తెరపైకి వచ్చింది. ఏది ఏమైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

యలమంచిలిలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -యలమంచిలి: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం యలమంచిలి పట్టణంలోనూ, గ్రామీణ మండలంలో కృష్ణాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి కాకివాని వీధి, ద్వారకా నగర్, ఎర్రవరం, కృష్ణాపురం, గొల్లలపాలెం, కొక్కిరేపల్లి, షేక్ హోలీ పాలెం, తదితర గ్రామాల్లో కృష్ణ ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఆచరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

విశాలాంధ్ర -అచ్యుతాపురం: టీడిపి మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్, జనసేన నాయకులు పీలా సందీప్ తమ గొప్ప మనసును చాటుకున్నారు. శనివారం మండలంలో ఖాజీపాలెం గ్రామంలో జిల్లా పర్షిత్ ఉన్నత పాఠశాలకు పీలా తులసీరామ్, పీలా సందీప్ తమ సొంత నిధులతో లక్ష రూపాయల విలువ చేసే టేబుళ్లు, కుర్చీలు, బీరువాలు అందజేశారు. అలాగే అంగన్వాడీ సెంటర్ కు ఫ్యాన్లు అందజేశారు. పాఠశాలకు ఫర్నిచర్ అందజేసిన పీలా తులసీరామ్, పీలా సందీప్ లను పలువురు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం శేషు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం భారతి , పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కృష్ణాష్టమి సంబరాలు

విశాలాంధ్ర-కశింకోట: మండల కేంద్రమైన కశింకోట కోనేరు గట్టున గల శ్రీ యశోదకృష్ణ ఆలయంలో శనివారం శ్రీ యశోద కృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరిణికాన బాబురావు, భరణికాన నరసింహమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ ఎంపీపీ పంచదార లక్ష్మి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, సీఐ గొలగాని అప్పారావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు తదితరులు పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.ఇంకా ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, యాదవులు శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక అలంకరణ, పూజలు మంత్రోచ్చారణతో తెలిపారు. అనంతరం భారీ ఎత్తున 6వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు చేతుల మీదుగా ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు అనంతరం కోలాటాలు, తోడపెద్దు సేవ లు, భజనలు వంటి పలు సంస్కృతిక కార్యక్రమాల నడుమ కశింకోట పుర వీధుల్లో ఉట్లు కొట్టుచూ ఉట్ల సంబరం నిర్వహించారు. అనంతరం స్వామివారిని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ యశోద యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు వై. ఎ రాజు, పంచదార్ల సూరిబాబు, మొల్లి అప్పారావు, పల్లా రమణ, దాకారపు శ్రీనివాసరావు, ఒ మ్మి సత్యనారాయణ, పంచదార్ల శ్రీనివాసరావు, పుర్రె గోపి, పల్లా ముసిలి అప్పారావు, జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు, పల్లా రాకేష్, పంచదార్ల రమణ, బిజెపి నాయకులు శిష్టి అప్పారావు ఆలయ అర్చకులు రాయవరపు నాగేశ్వరరావు, రాయవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిలైన్స్ పాఠశాలలో వేడుకలు..

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక బ్రిడ్జిలైన్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్ పునీత,కరస్పాండెంట్ మదర్ అల్లీస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధామణి వేషధారణలో పాల్గొని పాఠశాల ఆవరణను పండుగ వాతావరణంతో నింపారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల కృషిని ప్రశంసించి, శ్రీకృష్ణుడి బోధించిన ప్రేమ, సత్యం, భక్తి విలువలను ఆచరించమని వారిని ప్రోత్సహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి ఉత్సవంలో ఉట్టిని కొట్టేందుకు చిన్నారులు పోటీపడ్డారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితర్లు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చోడవరం: ఆగస్టు 16, చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద వేంచేసి ఉన్న వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని శనివారం వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. పురుష సూక్త విధానంలో వేణుగోపాలునికి పంచామృత, క్షీర అభిషేకములు, వివిధ రకాల ఫలాలు సమర్పించారు. వేణుగోపాలుని దర్శించుకునేందుకు వేకువ జాము నుండి భక్తులు బారులు తీరారు. "కృష్ణం వందే జగద్గురం" అనే నినాదాలతో కృష్ణాష్టమి వేడుకలు మారుమోగాయి. శ్రీకృష్ణుని ఉట్టి వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలియజేశారు.

కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి .మండలంలో పెట్టుగోళ్లపల్లి ,కోనవానిపాలెం ,ధర్మవరం ,తిమ్మాపురం తదితర గ్రామాల్లో కృష్ణుడు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత వారి ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు భగవద్గీత గొప్పతనం వివరించారు. మిగతా గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ ఎంపీపీ వై .వినోద్ రాజు ,కొరుప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ గుర్రం రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, పల్లెల బుజ్జి, కోన అప్పలరాజు, అల్లు మోహన్, ప్రబోధ సేవా సమితి సభ్యులు శేఖర్ బాబు శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట : శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కృష్ణ వీధిలో ఉన్న శ్రీకృష్ణుడు దేవాలయాన్ని పలువురు భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, దగ్గువల్లి సాయి బాబా, పెదిరెడ్డి శ్రీను, జగతా శ్రీను, గూటూరు శ్రీనివాసరావు, చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు, కొప్పిశెట్టి మోహన్, దువ్వ శ్రీనివాస్, నమ్మి శ్రీను, ములుకుర్తి నాగేశ్వరావు, రాజు, నమ్మి గోపి, కిల్లడ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ లో...

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల నందు శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకుని సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. శ్రీ కృష్ణుడుని పూజించి, వెన్న, మీగడలను నైవేద్యంగా సమర్పించి, ఉట్టి సంబరాలలో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. కృష్ణ శతక పద్యాలు పఠించి కృష్ణుడి జననం, లీలలను నృత్యగానాలతో ప్రదర్శించి ఆహుతులను అలకరించారు. ఉపాధ్యాయులు శ్రీ కృష్ణుడి యొక్క జన్మవృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.